జిల్లా ఎస్పీ సునీతా రెడ్డికి మున్సిపల్ వైస్ చైర్మన్ ఘన సన్మానం.



3 లో..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 17, మార్చి 2026
పేజీలు:4





## ఇంటిగ్రేటెడ్, టౌన్ హాల్ సముదాయాలను

# వెంటనే ప్రారంభించాలి

- పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం
- నెల రోజుల్లో వినియోగంలోకి తేవాలి
- ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌లో లక్కీ డ్రా ద్వారా దుకాణాలు కేటాయించాలి
- టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):**

గత ప్రభుత్వ హయాంలో నూతనంగా అన్ని హంగులతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ భవన సముదాయం, టౌన్ హాల్ ను వెంటనే వినియోగంలోకి తీసుకు రావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నూతనంగా నిర్మించిన భవనాలలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని నిధులు ఉన్నప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంపై పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టౌన్ హాల్‌లో ఫర్నిచర్ సామాగ్రి సమకూర్చి సౌండ్ ప్రూఫ్ చేయించాలని ఆదేశించారు. పంచాయితీ రాజ్, పబ్లిక్ హెల్త్ విభాగాలు సమన్వయంతో పనులు పూర్తిచేసి నెల రోజుల లోపు



వినియోగంలోకి తేవాలని కోరారు. టౌన్ హాల్ నిర్మాణం కోసం రూ.3.75 కోట్లు మంజూరు కాగా అందులో పూర్తయిన పనులు మినహా మిగతా నిధులతో పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ సముదాయాన్ని ఏప్రిల్ ఒకటో తేదీ లోపు వినియోగంలోకి తేవాలని ఆ దిశగా వెంటనే దుకాణాలను వ్యాపారులకు కేటాయిం చేందుకు లక్కీ డ్రా ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాల యం తరలింపు కోసం నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పబ్లిక్ హెల్త్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

---

యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా

# రక్తదాన శిబిరం

- 35 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి అందజేసిన యువశక్తి ఫౌండేషన్
- వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు

2



# మంచినీటి సరఫరాను మెరుగు పరచాలి

**-మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్**



మీర్ పేట్ నేటి ఫోకస్ న్యూస్:

మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 61 డివిజన్ పరిధిలో గల పలు కాలనీలలో మంచినీటి సరఫరాను మెరుగు పరచాలని మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ కోరారు. సోమవారం సాయి సామ్రాట్ నగర్ కాలనీ అధ్యక్షులు ధారాల మధు, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నరసింహ చారి, ప్రదీప్ కుమార్ లతో కలిసి డిజిఎం రేఖ, మేనేజర్ పవన్ కుమార్ లకు వినతిపత్రం అందజేశారు. పేదలు నివసించే కాలనీలతో పాటు మరికొన్ని కాలనీలలో నాలుగు రోజులకు ఒకసారి నీటిని వదులుతున్నారని అది కూడా గృహ అవసరాలకు సరిపడేంత నీటిని వదలడం లేదని వారు విజ్ఞప్తి చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని రెండు రోజులకు ఒకసారి చొప్పున పుష్కలంగా నీటి వదలాలని డిమాండ్ చేశారు. జిల్లెలగూడ (బీరప్ప గడ్డ) మల్ రెడ్డి రంగారెడ్డి నగర్ కాలనీలో నిర్మించిన 20 లక్షల లీటర్ల ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కు పూర్తిగా నీటిని సరఫరా చేసి ప్రజల అవసరాలకు కావలసిన నీటిని వదలాలని కోరారు. జిహెచ్ఎంసి 60వ డివిజన్ లో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ వాటర్ సప్లై వైశాలి నగర్ డివిజన్ అలాగే సాహెబ్ నగర్ డివిజన్ గా ఉన్నాయని వాటిని ఒకే కార్యాలయం కింద పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు.

ఈ మేరకు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రానికి డీజీఎం రేఖ స్పందిస్తూ పది రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



# ఇందిరమ్మ ఇంటి పథకంతో పేదింటి కల నెరవేరుతోంది

**-డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారానే పేదింటి కల నెరవేరుతోందని వనపర్తి డిసిసి అధ్యక్షులు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. వనపర్తి మండలం రాజపేట గ్రామ సమీపంలో ఉన్న పెద్ద తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఇంటి లబ్ధిదారు సుజాత సతీష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ
నిరుపేదల పక్షపాతిగా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పూర్వం రోజుల్లో ఇల్లు లేని బడుగు బలహీన వర్గాల కోసం ఇల్లు స్థలాలు గాని, ఇల్లు ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని పేర్కొన్నారు.
ఆయన వెంట మాజీ కౌన్సిలర్ బ్రహ్మాచారీ, పాండు సాగర్, చంద్రమౌళి, సర్పంచ్ దానమ్మ, ఉపసర్పంచ్ భీముడు నాయక్, శ్రీను, జాంగిర్, కురుమయ్య, బుచ్చనాయక్, సేవ్య నాయక్, పలువురు ఉన్నారు.

# మునిపల్లి పి, హెచ్, సిలో మెడికల్ క్యాంపు

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి
స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 16

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ రోజుల యాక్షన్ ప్లాన్ కింద మునిపల్లి పి.హెచ్.సి లో మెడికల్ క్యాంప్ నూతన వాటర్ ట్యాంక్ ను నిర్వహించబడినది ఇట్టి మెడికల్ క్యాంపులో
గ్రామ సర్పంచ్ శ్రీమతి రాజగోని సౌందర్య నరేందర్ గౌడ్( బీకాం ఎల్ ఎల్ బి ) గ్రామ శాఖ అధ్యక్షులు రాజు పటేల్, ఉప, సర్పంచ్ ఇందూరి పాండు, వార్డ్ మెంబెర్స్ రోడ్డే కుమార్ , ఈ , వంశీ, సల్వాంద్రి రాందాస్,జగదీశ్వర్, గణపురం మహేష్,మలేగామ మల్లన్న, పోతాగోని ప్రభు మరియు సీనియర్ నాయకులు సుదర్శన్. సెల్వాద్రి మహేందర్,యాదగిరి గౌడ్ ,
వీరు యాదవ్ రాహుల్ ముదిరాజ్, బాబన్న ముదిరాజ్ అతినారం సంగమేశ్వర్,బోడి మల్లన్న, బోయిని శివ్వన్న,బోయిని బన్నీ, మల్కాపురం వంశీ గ్రామ యువత అన్ని గ్రామాల నుంచి వచ్చిన (ఏఎన్ఎం) స్పెషలిస్ట్ డాక్టర్లు వస్తున్నారు డాక్టర్. ఉరుస గైనకాలజిస్ట్ , డాక్టర్ . సాయి ప్రియ అప్తమాలజీ ,డాక్టర్ పద్మశ్రీ డెంటల్ ,
డాక్టర్. ఎస్ బిందు శ్రీ జనరల్ మెడికల్ , డాక్టర్. స్నేహలత పీడియాట్రిక్స్ , డాక్టర్. సభా సుల్తన ఆర్థోపెడిక్స్ ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన ప్రతిఒకరికి పేరుపేరునా ధన్యవాదములు.



# సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మార్చి 16




సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు, రోడ్డు భద్రతలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని తొర్రూరు సిఐ గణేష్ అన్నారు. మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ఎంజెపి బీసీ బాలుర గురుకుల డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) క్యాంపులో భాగంగా 5వ రోజు సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాలు ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావదన్నారు.అనంతరం వైద్యాధికారి డాక్టర్ నందన దేవి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎస్సై ఉపేందర్, నాంచారి మడూరు సర్పంచ్ బంగారు రమేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ హరి ప్రసాద్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గిరి ప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్ రేవ్యా నాయక్, అధ్యాపకులు,వలంటీర్లు పాల్గొన్నారు.

# యువశక్తి ఫౌండేషన్ మెగా రక్తదాన శిబిరం

**-35 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి అందజేసిన యువశక్తి ఫౌండేషన్.**

**-వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పరాభవ నామ సంవత్సర ఉగాది పండగను పురస్కరించుకొని యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. ఖిల్లా గణపురం గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో యువశక్తి ఫౌండేషన్ కు చెందిన యువకులు ముందుకు వచ్చి 35 యూనిట్ల రక్తాన్ని దానం చేసినట్లు ఆయన తెలిపారు. వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినిత్యం వివిధ రకాల జబ్బులతో బాధపడుతూ రక్తం కోసం వేచి చూసే రోగుల కోసం రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు.

కార్యక్రమంలో కార్యదర్శి రవితేజ ఆగారం ప్రకాష్ గోనెల నాగేష్ లింగస్వామి కొరిగెల శంకర్ బెస్త శ్రీను గోవింద్ నరేందర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామనవమి ఏర్పాట్లకు స్థల పరిశీలించిన చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 16

సదాశివపేట పట్టణంలో శ్రీరామనవమికి విద్యుత్ కాంతులను ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేయడం జరిగింది.

ఈ సందర్భంగా చైర్పర్సన్ అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్పర్సన్ రేణుక చిరు మాట్లాడుతూ ప్రతి శ్రీరామనవమికి డిజైన్ విద్యుత్ కాంతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, దానిలో భాగంగా శ్రీరామ మందిరం ,గాంధీ చౌక్, శాస్త్రి రోడ్డు, బస్టాండ్, సుభాష్ రోడ్డు విద్యుత్ కాంతులను ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన నిర్వహించామన్నారు.

ఏప్రిల్ 2న జరగబోయే శ్రీ రామనవమి, హనుమాన్ జయంతి వేడుకల సంధర్భంగా పట్టణంలోని మెయిన్ రోడ్డు,పట్టణ పుర విధులలో





మరియు శాస్త్రి రోడ్డులో జగ్గారెడ్డి సహకారంతో వీధి లైట్లు, సీరియల్ లైట్లు మరియు లైటింగ్ కమాన్లు ఏర్పాటు చేసే ప్రాంతాలను పలిశీలించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ ఎవైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ నాయకులు శరత్ చంద్ర,గారెల తుల్జారాం,
భరత్, లోపలికోట హనుమాన్ మందిరం ఆలయ కమిటీ నాగారం శ్రీనివాస్, లోపలి కోట పద్మశాలి అధ్యక్షుడు మునిపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో వాకిటి ఆదిత్య నిరసన

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్



కేంద్రంలో బిజెపి ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ జాతీయ యువజన కాంగ్రెస్ చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి వనపర్తి జిల్లాకు చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య హాజరై నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలో గ్యాస్ కొరత ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర ప్రభుత్వ నిరంకుశ ధోరణి మారాలంటే జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను చిబ్ నేతృత్వంలో ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీలు, జిల్లా అధ్యక్షులు పాల్గొని సంఘీభావం తెలిపినట్లు ఆయన తెలిపారు.


# జిల్లా ఎస్పీ సునీతా రెడ్డికి మున్సిపల్ వైస్ చైర్మన్ ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ సునీతా రెడ్డికి మునిసిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళా దినోత్సవ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు హాజరు కాగా ఆయన ఎస్పీకి శాలువా కప్పి ఘన సన్మానం చేశారు.

# మన్నె వెంకటేశం దశదిన కార్యక్రమంలో పాల్గొన్న పులిమామిడి రాజు



నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 16

సదాశివపేటపట్టణంలోని 12 వ వార్డుకు చెందిన క్రీ. శే.మన్నె వెంకటేశం గారి దశదిన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రకాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు హాజరై మన్నె వెంకటేశం చిత్రపటానికి పూలు వేసి నివాళులు తెలియజేశారు.తదుపరి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, మన్నె వెంకటేశం సమాజానికి సేవ చేసిన మంచి వ్యక్తి అని తెలిపారు. అదేవిధంగా ఆయన శ్రీ మాణిక్ ప్రభు మందిరానికి
ఎంతగానో తన సేవా కార్యక్రమాలను చేసిన గొప్ప వ్యక్తి అనిఅన్నారు. వారి మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా పరిచయస్తులకు కూడా తీరనిలోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వెంకటేశం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో వారి తనయులు మన్నె మనోహర్, ప్రభుదాస్, మార్తాండ్, మిత్రులు మునిపల్లి మధు, కార్తీక్, సాయి, ప్రదీప్, ఆర్ కె. ప్రవీణ్, సిద్దు, దీన్ దయాళ్, వార్డు ప్రజలు బల్లెం లక్ష్మయ్య, చిదానందం, విజయ్ యాదవ్, సోమ శంకర్ మరియు నాయకులు, బంధుమిత్రులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మన్నె వెంకటేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.